బాధితురాలికి నష్టపరిహారం చెల్లించండి

అపోలో ఆస్పత్రికి వినియోగదారుల కమిషన్ ఆదేశాలు

నాంపల్లి కోర్టులు, జనవరి 22 (నమస్తే తెలంగాణ) : మాజీ యూనియన్ ప్రభుత్వ ఉద్యోగినికి రూ.5,88,793లు 7.5శాతం వడ్డీ రేటుతో సహా చెల్లించాలని అపోలో ఆసుపత్రిని విశాఖపట్టణం జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యపథకం కింద చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని, నిబంధనల ప్రకారం రూ.9,94,102 బిల్లుకు బదులుగా రూ.15,82,894 ఆసుపత్రి అధికంగా బిల్లు చేసిందని ఫిర్యాదులో ఆమె పేర్కొంది. 2019లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా చికిత్స నిమిత్తం అపోలో దవాఖానకు తరలించారు. ఆ సమయంలో ఆరోగ్యభద్రత కార్డు ఉన్నదని తెలిపినా రూ.70వేలు డిపాజిట్ చేయించుకున్నారు. నెలరోజుల తర్వాత డిశ్చార్జీ సమయంలో రూ.15,62,895 కట్టించుకున్నారు. ఆరోగ్యకార్డు ద్వారా ప్రభుత్వం రూ.9,94,102 ఆసుపత్రికి చెల్లించినట్లు సదరు పత్రాలను కమిషన్‌కు ఆమె సమర్పించింది. విచారణ చేపట్టిన కమిషన్ 25వేల నష్టపరిహారం, 10వేలు ఖర్చులు కలిపి మొత్తం డబ్బును బాధితురాలికి చెల్లించాలని అపోలో ఆస్పత్రిని ఆదేశించింది.

మంటలను ఆర్పుతున్న డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది

రెండు ఆర్టీసీ బస్సులు దగ్ధం

దిల్‌సుఖ్‌నగర్ డిపోలో ఘటన

షార్ట్ సర్క్యూటే కారణం.?

మలక్‌పేట, జనవరి 22 : దిల్‌సుఖ్‌నగర్ బస్ డిపోలో షార్ట్ సర్క్యూట్‌తో రెండు సిటీ ఎక్స్‌ప్రెస్ బస్సులు దగ్ధమయ్యాయి. ఎస్‌ఐ జయంత్, డ్రైవర్ల కథనం ప్రకారం.. సోమవారం ఉదయం 5 గంటలకు దిల్‌సుఖ్‌నగర్-చౌటుప్పల్ రూట్ డ్రైవర్ దేవయ్య డ్యూటీలో భాగంగా టీఎస్ 04 జెడ్ 0170 నంబర్ గల బస్సును బయటికి తీసేందుకు (చౌటుప్పల్‌కు వెళ్లేందుకు) స్టార్ట్‌చేసి బాటిల్‌లో మంచినీళ్లు నింపుకునేందుకు వెళ్లారు. ఇంతలో షార్ట్ సర్క్యూట్‌తో బ్యాటరీవద్ద స్పార్క్ వచ్చి మంటలు అంటుకున్నాయి. గమనించిన సహచర డ్రైవర్లు అగ్నిమాపక పరికరంతో మంటలు ఆర్పేందుకు యత్నించగా అదుపులోకి రాలేదు. ఇంతలోనే బస్సు డీజిల్ ట్యాంక్ పేలి పక్కనే ఉన్న మరో బస్సుకు మంటలు అంటుకున్నాయి. సమాచారం అందుకున్న మలక్‌పేట పోలీసులు, అగ్నిమాపక, డీఆర్‌ఎఫ్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పేశారు. విషయం తెలుసుకున్న సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ జానకీ, అడిషనల్ డీసీపీ మనోహర్, ఏసీపీ శ్యాంసుందర్, మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ సంఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా సాయంత్రం వరకు కూడా ఆర్టీసీ అధికారుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని సెక్టార్ ఎస్‌ఐ జయంత్ తెలిపారు. అయితే రెండు బస్సులు కాలిపోవటంతో సుమారు రూ.14 లక్షల నష్టం వాటిల్లిందని ఆర్టీసీ అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు.

పనికి కాదు..
బడికి పంపండి

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 307 మంది బాలకార్మికులు గుర్తింపు

సర్వేలో గుర్తించిన పిల్లలపై ప్రత్యేక ఫోకస్.. 6 నెలల పాటు ప్రత్యేక శిక్షణ

మేడ్చల్, జనవరి 22 (నమస్తే తెలంగాణ) : బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించి విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు విద్యాశాఖ చేపట్టిన బడి ఈడు పిల్లల గుర్తింపు సర్వేలో గుర్తించిన పిల్లలపై విద్యాశాఖ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా గత నెల డిసెంబర్ 10వ తేదీ నుంచి ఈ నెల 10 వరకు నిర్వహించిన సర్వేలో 307మంది పిల్లలను గుర్తించారు. ఎలిమెంటరీ విభాగంలో 6 నుంచి 14 ఏండ్లలోపు, సెకండరీ స్థాయిలో 15 నుంచి 19 ఏండ్లలోపు పిల్లలను వేర్వురుగా గుర్తించి పాఠశాలలో చేర్పించారు. వీరికి 6 నెలల పాటు శిక్షణ ఇచ్చి వారి ప్రతిభను గుర్తించి వయస్సుకు తగిన విధంగా తరగతులలో చేర్పించేందుకు విద్యాశాఖ చర్యలు చేపడుతున్నది.

మరో 21 రోజుల పాటు సర్వే

జిల్లాలో బడి ఈడు పిల్లల గుర్తింపు సర్వే 10 బృందాలతో కొనసాగుతున్నది. మొదట నెల రోజుల పాటు నిర్వహించాలని అనుకున్నప్పటికీ మరో 21 రోజుల పాటు బడి ఈడు పిల్లల గుర్తింపును కొనసాగిస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. శిక్షణ తరగతులకు ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించారు.

గంజాయి విక్రేత అరెస్టు

ముషీరాబాద్, జనవరి 11 : గంజాయి విక్రయిస్తున్న ఓ యువకుడిని ముషీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ముషీరాబాద్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. సీతాఫల్‌మండి రవీంద్రనగర్‌కు చెందిన నకోట్ దస్రత్(29) గత కొంతకాలంగా గంజాయి విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 1.276 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

తండ్రిపై కొడుకు హత్యాయత్నం

మల్కాజిగిరి, జనవరి 22 : డ్రగ్స్‌కు బానిసైన కొడుకు తండ్రిని గన్‌తో కాల్చి హత్యచేసేందుకు యత్నించిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... సుభాష్‌నగర్‌కు చెందిన టోని థామస్ ఆర్మీలో పనిచేసి రిటైర్డ్ అయ్యాడు. సెక్యూరిటీ ఉద్యోగం చేయడానికి లైసెన్స్ డబుల్ బ్యారల్ టువల్ బోర్ గన్‌ను తీసుకోగా 2014లో రెన్యూవల్ గడువు ముగిసింది. ఇదిలా ఉండగా.. అతడి కుమారుడు డోమ్(30) డ్రగ్స్‌కు బానిసవ్వగా.. చికిత్స కోసం రిహాబిలిటేషన్ సెంటర్‌లో చేర్చాడు. రెండు రోజుల కిందట సెంటర్ నుంచి ఇంటికి వచ్చిన కొడుకు మత్తులో తూగుతూ తండ్రితో ఘర్షణ పడ్డారు. ఈ క్రమంలో ఇంట్లో ఉన్న గన్‌తో తండ్రి థామస్‌ను కాల్చే ప్రయత్నం చేశాడు. గమనించిన తల్లి 100కు ఫోన్ చేయగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తండ్రీకొడుకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

చిత్తారమ్మ జాతరలో అపశృతి

గుండెపోటుతో భక్తుడు మృతి

జీడిమెట్ల, జనవరి 4 : గాజులరామారం చిత్తారమ్మదేవి జాతరలో శివసత్తులతో పూనకం ఊగుతూ ఓ భక్తుడు గుండెపోటుకు గురై ఆలయం ఆవరణలోనే మృతి చెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకున్నది. ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం... గాజులరామారం గ్రామానికి చెందిన రాము(45) ఆటోడ్రైవర్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శ్రీ చిత్తారమ్మదేవి జాతరలో భాగంగా సోమవారం సాయంత్రం ఆలయ పరిసర ప్రాంతంలో శివసత్తులతో కలిసి రాము నృత్యాలు చేశాడు. ఈ క్రమంలో గుండెపోటు రావడంతో కిందపడిపోయాడు. గమనించిన స్థానికులు ఉషామూళ్లపూడి ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

ఉత్తర ద్వారం నుంచి వచ్చి..

వెంగళరావునగర్, జనవరి 22 : ఆలయంలో చోరీ జరిగిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. సీసీ కెమెరాల్లో చోరీ దృశ్యాలు రికార్డు అయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. జవహర్‌నగర్‌లోని శ్రీ భూనేల సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 19న రాత్రి 11.15 గంటలకు ఉత్తర ద్వారం నుంచి దొంగ లోపలికి చొరబడ్డాడు. హుండీని పగులగొట్టి అందులోని సుమారు రూ.లక్ష కాజేసి ఉడాయించాడు. అయోధ్య బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఆలయాన్ని శుభ్రం చేస్తుండగా.. అక్కడ చిందరవందరగా పడిన హుండీ కనిపించింది. హుండీలోని డబ్బంతా అపహరణకు గురైనట్టు గ్రహించిన దేవాలయం కమిటీ అధ్యక్షుడు బి.శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడు దారుణ హత్య

మల్కాజిగిరి, జనవరి 22 : యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఉప్పరిగూడ పిట్టల బస్తీకి చెందిన బొల్లు బీసోయి(30), సెంట్రింగ్ కూలీగా పనిచేస్తుంటాడు. సోమవారం సాయంత్రం ఇంట్లో తలకుగాయాలై రక్తపు మడుగులో పడి మృతిచెంది ఉన్నాడు. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సిటీ పోలీస్ కమిషనరేట్‌లో.. 150 మంది ఎస్పీఓలకు అవకాశం

సిటీబ్యూరో, జనవరి 22 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 150 ప్రత్యేక పోలీసు అధికారులు (ఎస్పీఓ) పోస్టింగ్‌లకు తాత్కాలిక పద్ధతిలో దరఖాస్తులు కోరుతున్నట్లు నగర జాయింట్ సీపీ (కార్ హెడ్ క్వార్టర్స్) సత్యనారాయణ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మాజీ సైనికులు, మాజీ పారామిలిటరీ బలగాలు, రిటైర్డ్ పోలీస్ సిబ్బంది మాత్రమే ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఫిబ్రవరి, 1, 2024 నాటికి అభ్యర్థి వయస్సు 58 ఏండ్ల కంటే తక్కువగా ఉండాలని, మాజీ పారామిలిటరీ, రిటైర్డ్ పోలీస్ సిబ్బంది రెండేళ్లలోపు సర్వీస్ నుంచి పదవి విరమణ చేసి ఉండాలని, గరిష్ట వయోపరిమితి 61ఏళ్ల వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు హెడ్ క్వార్టర్స్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం

★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775. NT-319218

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319189

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్

★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం|| గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

HOME TUTIONS

★Class Room and Home Tuitions: 6th to 10th, 11th, 12th Class, Inter, EAMCET, NEET, IIT etc., Welcome Home Tutors. Contact: D.Manohar. 9701004500. NT-313876

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం|| వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319227

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తి గల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, చిట్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్ర: ఎ.వి.సుబ్బారావు: 9703606699. NT-319310

TOURS & TRAVELS

★29/02-రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 10 రో||, 22 యా||; ★16/03-కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04-కాశీలో 9 ని||; ★27/04-అష్ట వినాయకులు; ★09/05-భువనేశ్వర్, కలకత్తా, గంగాసాగర్; ★02/06-బద్రీ, కేదార్ యాత్రలకు సంప్ర||: భాస్కరరావు, Ph: 9848486847. NT-313986

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60,000/-, 40 Feet Road. Ph: 9347768712, 8008007786. NT-96011

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ||గ|| కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666. NT-108

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open ప్లాట్లు కలవు and Shadnagar, Medchal, Cheguntta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442. NT-320379

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255 NT-320380

★హైదరాబాద్-విజయవాడ హైవే అతి దగ్గర కొయ్యలగూడెంలో HMDA వెంచర్‌లో CC రోడ్స్‌తో ఓపెన్ ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. Ph: 9440919381 / 9700363377. NT-313875

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948. NT-313197

★Wanted Air Vessels MS/SS Tanks Designer. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313981

★Wanted Labour Supply for Patancheruvu Factory for Fabrication and Erection. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313982

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073. NT-319418-All

★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ & ITI అసిస్టెన్స్ మెకానిక్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర: 9392663777, 9246663777, 9290003999. NT-313878

CHANGE OF NAME

★I, Sanjay Sharma R/o. H.No. 9-5-42/1, Anjaiah Nagar, Hasmathpet, Old Bowenpally, Secunderabad-500009, T.S., have changed my Daughter name from Kavita Sharma to Kavitha Sharma. NT-96279

★I, Mohammed Chand S/o. Mohammed Akbar R/o.12-11-622/A, Warasiguda, Sec-bad, Hyderabad-61, Have Changed my Mother's name from Ayesha Wageda to Ayesha Wajida for all records. NT-96283

★I, Smt Meena Kumari Tukaram, D/o. Sri Tukaram Kamble, Aged: 45 years, D.O.B: 31.12.1979, Occ: Household, Qualification: Intermediate, shall hence forth be known as "TUKARAM MEENAKSHI D/O. TUKARAM KAMBLE" for the purpose of name correction on Driving license and Bank Accounts due to typographical error NT-311060

★I Chandrasekhar Digumarti alias Digumarthi Chandrasekhar S/o. Veerabhadram, R/o. M.M. Residency, Flat No. 102, Sri Ram Nagar Colony, Manikonda. R.R. Dist, Telangana-500089 have changed my name as Chandrasekhar Digumarthi for all purpose NT-319195

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

అభాగ్యురాలికి భరోసా..

బిలాస్‌పూర్ టూ ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్‌కు తరలింపు

మానసిక రోగిని సంరక్షించిన తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్

సిటీబ్యూరో, జనవరి 22 (నమస్తే తెలంగాణ) : చేతిలో రెండేళ్ల చిన్న పిల్లాడు, ఎటు వెళ్తుందో తెలియదు. ఎక్కడ ఉన్నామనే సోయి లేదు. కానీ నవమాసాలు మోసిన ఆ చిన్న పిల్లాడితో మానసిక రోగి అయినా ఆ తల్లి చత్తీస్‌ఘడ్‌లోని బిలాస్‌పూర్‌కు చేరుకున్నది. ఆమె మానసిక పరిస్థితిని గమనించిన ఘరీయాబాద్‌లోని సఖీ కేంద్రం ప్రతినిధులు తల్లి, బిడ్డను అక్కడి స్టేట్ హోంలో సంరక్షించారు. అయితే ఆమె తెలుగు మాట్లాడుతుందని గ్రహించి అక్కడి అధికారులు.. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీకి సమాచారం అందించారు. జస్టిస్ పి.శాంకోషే ఆదేశాలతో ఆథారిటీ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్, మహిళా కానిస్టేబుల్ స్వాతి, వెన్నెలాదేవి బృందం చత్తీస్‌ఘడ్ చేరుకుని, హర్షిత(హరిత రాజా)ను అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. హర్షిత మానసిక స్థితిని పరిశీలించిన అధికారులు ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలో మెరుగైన వైద్యం కోసం చేర్చారు. రెండేళ్ల పిల్లాడిని అమీర్‌పేట్‌లోని ఎట్ హోంకు తరలించినట్లుగా స్టేట్ లీగల్ సర్వీసెస్ అధికారులు వెల్లడించారు. అయితే ఆచూకీ తెలిసిన వారు హైకోర్టు ప్రధాన కార్యాలయంలోని లీగల్ సర్వీసెస్ కార్యాలయాన్ని గానీ, లేదా 040-23446723 ద్వారా సంప్రదించాలని అధికారులు పేర్కొన్నారు.

మానసిక రోగితో తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ ప్రతినిధులు

నవగ్రహాల కల్యాణంలో ప్రత్యంగిర మహాయాగంలో భాగంగా రెండవరోజు జరుగుతున్న నవగ్రహ పూజ

ఎన్టీఆర్ స్టేడియంలో..
కోటి ప్రత్యంగిర మహాయాగం

కవాడిగూడ, జనవరి 22 : నవగ్రహాల కల్యాణం జరిపించడం వల్ల అన్ని రకాల అరిష్టాలు తొలిగిపోతాయని కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి అన్నారు. అయోధ్యలోని శ్రీరామ మందిరంలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ జరపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. శ్రీ సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి 88వ అవతరణోత్సవం సందర్భంగా కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరానంద పీఠం ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి ప్రత్యంగిర మహాయాగం రెండవ రోజులో భాగంగా నవగ్రహ కల్యాణంతో పాటు హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి భక్తులకు అనుగ్రహం చేశారు. ఈ కార్యక్రమాలలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రమ్యానంద భారతి స్వామినీ పీఠం కో-ఆర్డినేటర్ మునిపల్లె శ్రీనివాస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచర్ల శశిభూషణ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

లిఫ్ట్ గుంతలో పడి వ్యక్తి మృతి

వెంగళరావునగర్, జనవరి 22 : తాగిన మైకంలో నిర్మాణంలో ఉన్న భవనం మొదటి అంతస్తు నుంచి కాలుజారి లిఫ్ట్ గుంతలో పడి తీవ్ర గాయాలపాలైన వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన అఖిలేష్ నిషాద్ (31)పెయింటర్‌గా పనిచేస్తూ సికింద్రాబాద్‌లో నివాముంటున్నాడు. ఆదివారం రాత్రి ఎస్ఆర్‌నగర్‌లోని సుభాష్‌నగర్‌లో నివాసముంటున్న అతడి బంధువు నాగేంద్రకుమార్ వద్దకు వచ్చాడు. రాత్రి మద్యం సేవించి బిల్డింగ్ రెండవ అంతస్తులో పడుకున్నాడు. అర్ధరాత్రి మూత్ర విసర్జన కోసం లేచి మొదటి అంతస్తుకు వచ్చే క్రమంలో కాలుజారి లిఫ్ట్ గుంతలో పడిపోయాడు. గమనించిన స్థానికులు తీవ్ర గాయాలు కావడంతో గాంధీ దవాఖానకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.
(State Govt. Partnered Scheduled Bank); # 4-1-441, Troop bazar, Hyderabad-500 001, BRCC, Bkg. Department. Ph.: 040-24685557, Fax: 040-24685610; www.tscab.org

223rd GOLD AUCTION NOTICE

Public auction of pledged gold ornaments pertaining to the Gold Loan defaulters under Normal and Commercial gold loans along with Locker break open cases as per the list given below will be held at the Bank's Head Office premises situated at Troop Bazar, Hyderabad on **30.01.2024** The EMD of **Rs. 10,000/-** will be collected in Cash on production of PAN & Residence Proof (Xerox) along with originals **between 12.00 PM and 12.30 PM** and the auction will begin at **12.30 PM.** Publication charges will be loaded for the loan A/Cs published today and closed on or after **23.01.2024.** The Bank has right to cancel / postpone the auction without any notice. **Further GST @ 3% will be charged on the bid amount as per the directions of Government of India.**

VIDYANAGAR BRANCH: (1) 787/21770, T. Gopal Rao, H.No. 31/A201, Old Vasavinagar, Karkhana, Sec'bad. (2) 787/21830, K. Srinivasa Reddy, 2-2-23/3 & 4A, DD Colony, Bagh Amberpet. (3) Locker no. H-49, KM Dakshina Murthy and K.Lakshmi, H.No.1-9-295/13/4,Vidyanagar, Hyderabad - 500044. **MALAKPET BRANCH:** (1) 787/25281, Ibrahim Ali Khan, 16-8-52/1, Chanchalguda, Saidabad. (2) 787/25635, Sameena Khatoon, D.No. 16-3-489, Chanchalguda, Hyd. (3) 787/25639, Mohammed Shujaath Hussain, 16-2-851/A/1, F.No. 204, Zain Estates, Ameen Colony, Saidabad. (4) 787/25656, Maseraunnisa, H.No. 16-3-993/A/1/A, Chanchalguda, Hyd. (5) 787/25657, Maseraunnisa, H.No. 16-3-993/A/1/A, Chanchalguda, Hyd. (6) 787/25661, Mohammed Shujaath Hussain, 16-2-851/A/1, F.No. 204, Zain Estates, Ameen Colony, Saidabad. (7) 787/25766, Imtiyaz Fatima, H.NO. 16-2-362, Malakpet, Hyd. (8) 787/25780, Fahmeeda Aziza, H.No. 23-5-168/1, Lal Darwaza, Hyd. (9) Locker no. F-40, Sudhar Padma, 36/2RJ Municipal colony, Malakpet, Hyderabad-500036. **NARAYANAGUDA BRANCH:** (1) 787/18421, H. Praveen Kumar, H.No. 2-4-665/25, Sunder Nagar, Kachiguda, Hyd. (2) 787/18459, Chitralekha Singh, H.No. 3-1-554 & 557, Nimbollagadda, Kachiguda, Hyd. (3) 787/18500, K. Naveen Reddy, H.No. 1-8-4/10, Korona Lane, Chikkadapally, Hyd. (4) 787/18512, Pirayanola Vittal, 1-1-379/64, Jawahar Nagar, Gandhi Nagar. (5) 787/18526, Lingala Venkatesh Goud, H.No. 3-4-379, F.No. 109, Kachiguda, Himayathnagar. (6) 787/18557, Surya Kumari Akella, 2-19-86, Kalyanapuri, Uppal. (7) 787/18561, Jahangeer Begum, 2-3-646/41/B, Azad Nagar, Amberpet, Hyd. **SECUNDERABAD BRANCH:** 787/19531, Srinivas Proddaturi, 6-4-321/2, Bholakpur, Hyd. **SAIDABAD BRANCH:** Locker No. A-80, P Seethapathi Rao, P Rama Krishna & P. Rama Chandra Rao, 17-1-390/A, Saidabad, Hyderabad-500059. **HIMAYATHNAGAR BRANCH:** (1) 787/21114, Pustakala Anita, 3-5-1009/A, Narayan Guda, Himayathnagar. (2) 787/21117, Daljeet Singh, 4-1-103, Hanuman Tekdi Abids, Hyd. (3) 787/21119, R. Srinu, H.No. 16-11-16/P/24, Saleem Nagar, Malakpet, Hyd. (4) 787/21185, B. Ravi Kumar, H.No. 8-2-293/82/F/D/26, Filim Nagar, Jublihills, Hyd. (5) 787/21186, B. Ravi Kumar, H.No. 8-2-293/82/F/D/26, Filim Nagar, Jublihills, Hyd. (6) 787/21196, Shah Mohammed Moizuddin, H.No. 18-8-5/2, Edibazar, Yakutpura. (7) 787/21204, K. Chandra Sekhar, 3-6-188/18, Muthyala Bagh, Himayathnagar, Hyd. (8) 787/21238, B. Ravikumar, H.No. 8-2-293/82/F/D/26, Filim Nagar, Hyd. **MASAB TANK BRANCH:** 787/24987, Fatima Sultana, 8-1-143/A/13, Mini Brideven Colony, Tolichowki, Golconda. **DILSUKHNAGAR:** (1) Locker no. B-14, R.Ashwini, H .No:17/87 Kamalanagar Hyd. PinCode : 500060, (2) Locker no. F-2, Rajanala Anjananandam, H.no.:22-87/2Saraswathinagar, Saroornagar. **CHARMINAR BRANCH:** (1) 787/32712, Sultan Ali Khan, H.No. 17-2-1136/29, Madanapet, Yauthpura, Charminar. (2) 787/32872, Farzana Begum, H.No. 4-1-24/25/1, Niyaz Khana, King Koti. (3) 787/32896, Shameem Sultana, H.No. 18-9-30/28, Chandrayangutta, Bandlaguda. (4) 787/32959, Farheen Begum, H.NO. 18-7-258/71/1, Rangeli, Talab Katta, Charminar. (5) 787/33010, Syed Sayeed, H.No. 17-3-198/2/121/A, Sadath Nagar, Charminar. (6) 787/33021, G. S Jaya Rani, H.No. 18-6-722, Laldarwaza, Bandlaguda, Hyd. (7) 787/33053, Kaneez Fatima, H.NO. 17-8-237, Chowni Nade Ali Baig, Yakutpura. (8) 787/33061, Mohd Abdul Waheed, H.NO. 17-8-604/C, Chanchalguda, Malakpet. (9) 787/33070, Ali Bin Mubbarak, H.NO. 23-1-928, Mogalpura, Hyd. (10) 787/33076, Nafees Fatima, H.No. 22-3-947/14/C, Purani Have, Charminar. (11) 787/33080, Mohammed Abdul Aleem, H.NO. 18-7-297/5, Amaan Nagar, Yakutpura, Hyd. (12) 787/33197, Mirza Mubeen Ali, P.NO. 129, Sai Sneha Colony, Mallapur, Balapur. **VENGAL RAO NAGAR BRANCH:** (1) 785/4396, Garikipati Karuna, 8-3-318/8/3/11/4, 896, 2nd Floor, JP Nagar, Yellareddyguda. (2) 785/4398, K. Lingaiah, 8-3-228/1280/141, Jawahar Nagar, Yousufguda, Hyd. (3) 787/24576, P. Srihari, H.NO. 8-4-542/A/1, F.NO. 101, MLN Shanti Nivas, Erragadda. (4) 787/24577, P. Srihari, H.NO. 8-4-542/A/1, F.NO. 101, MLN Shanti Nivas, Erragadda. (5) 787/24674, T. Srinivasa Rao, P.No. 115C, Addagutta, Kukatpally. (6) Locker no. H-640, K Saroja Devi, Plot no. 2 Siddartha nagar,Vengalraonagar. (7) Locker no. I-137, Ch Padmavathi and Dhananjaya rao, Hno 8-3-678/a flat no.9 aakruthi yellareddy guda, (8) Locker no. J-237, K Haribabu and K Padmaja Rani, A-49 Madhuranagar, Hyd. **KAMALA NAGAR BRANCH:** (1) 785/7669, Mr Ramavath Ranga, H.No.5-5-93, Vanasthal Hills, V.Puram, Hyd. (2) 787/32422, Ms Srujana Goud Bathula, Lot No.6C, Rd.No.2, Huda Sai Nagar, V.Puram, Hyd. **JUBILEE HILLS BRANCH:** (1) 787/28616, Mr Mangolu Babu, Vinayaka Nagar, SPR Hills, Borabanda, Hyd. (2) 787/28710, Mr B.Bhakta Hari Singh, L N Nagar, Yousufguda, Hyd. (3) 787/28778, Mr Mungala Aditya, Narayanaguda, YMCA, Narayanaguda, Hyd. (4) 787/28787, Mr Mirza Ayub Baig S/o M.Yousuf Baig, 8-3-230/1/A/5/A, Vankatagiri, Yousufguda, Hyd. (5) 787/28799, Mr Kommu Narsimha, Rajiv Gandhi Nagar, SPR Hills, Yousufguda, Hyd. **HEAD OFFICE:** (1) 787/11869, Mr Syed Riaz Uddin, H.No.19-2-21/23/55/1/A, Basharath Nagar, Bahadurpura, Hyd. (2) Locker no. 673, A.Murali krishna Prasad, Plot no. C-102,Ravinder Nagar Colony, Hyd. 500007 (3). Locker no. 224, M.Lalitha, H.No. 3-4-1008/A,Barkatpura, Hyd - 500027. **MALKAJGIRI BRANCH:** 787/8602, Mr Venkatesh Kulakarni, 2nd Floor, Venkateshwara Nagar, Malkajgiri, Sec-bad. **GACHIBOWLI BRANCH:** (1) 787/10222, Mr B.Venkateswara Rao, P.No.63, 1st Floor, Tirumala Nagar, Rd.No.2, Kanajiguda, Hyd. (2) 787/10260, Mr Munibabu, Allwyn Colony, Miyapur, Hyd. (3) 787/10278, Mr Muthyala Pavan Kumar, P.No.196B, Telecom Nagar, Gachibowli, Hyd. (4) 787/10295, Mrs Kalavathi Behera, Anjaiah Nagar, Opp: Rajasthan Hotel, Kondapur, Hyd. **AMBERPET BRANCH:** 787/11290, Kammubai Gari Jubeer, 3-4-16/27, Sri Rama Colony, Ramanthapur. **ATTAPUR BRANCH:** (1) 787/4753, Mujaheed Bin Abdul Gafoor, 13-5-431/A/146, Kulsumpura, Mehboob Colony, Asifnagar. (2) 787/4776, Mohammed Imran Qureshi, H.No. 19-5-483/A/1/1, Najam Nagar, Al Noor Masjid Kishan Bagh, Hyd. **UPPAL BRANCH:** 787/10662, E. Sushma, F.No. 302, 8-2-293/82, Huda Heights, Khairathabad. **BANDLAGUDA BRANCH:** (1) 787/7136, Toorpati Srinivas, 12-1-224, Bandlaguda, Nagole, (2) 787/7175, Palla Shilpa Reddy, H.No. 2-3-380, Co-Operative Bank colony, Nagole.

Sd/- Dy. GENERAL MANAGER, (BRCC)